# నాట్యం చెయ్యడానికి ఇదే సమయం!

*జూలీ మెయెర్ చూసిన దానినుండి వ్రాయబడినది: జూలీ మెయెర్, ఇంటర్నేషనల్ హౌస్ అఫ్ ప్రేయర్, కాన్సాస్ నగరము 1999 నందు స్తోత్ర,గాన బృందమునకు నాయకురాలు.*



దేవుడు నా వద్దకు వచ్చి- "**నువ్వు నా స్నేహితులను కలవాలనుకుంటున్నాను**" అని అన్నారు. నేను యెషయా, జెరేమియా , పేతురు, జేకర్య, మోషే ని కలవబోతున్నానని అనుకుంటూ ఎంతో ఉత్సుకతతో ఉన్నాను. ఆయన నా చెయ్యి పట్టుకుని ఆకశంలోనికి తీసుకువెళ్ళి, కార్టూన్లలో చూపినట్లు ఒక దానిలో నుండి మరోకదానిలోకి ఎగురుతున్నట్లు మేము అటూ ఇటూ తిరగడం ఆరంభించాను. నేను పూర్తిగా భూమికి చాలా దూరంలో ఉన్నాకూడా నాకు భయం వేయలేదు. మేము అలా చుట్టూతా తిరుగుతున్నప్పుడు ఆ చల్లని గాలి నా ముఖాన్ని తాకుతుంది. ఆయన నా చెయ్యి పట్టుకున్నట్లు నాకు స్పర్శ తెలుస్తుంది మరియు భూమికి అంత పైన అలా విహరిస్తుండగా నా ముఖానికి గాలి తగులుతుండగా ఆ అనుభూతి చాలా బాగుంది. నాకు అస్సలు కొంచెం కూడా భయంవేయలేదు. నేను అలా అయన చెయ్యి పట్టుకుని ఉన్నాను. ఒక్కసారిగా అయన ముఖములో మార్పు వచ్చింది. ఆయన తన ముఖమును భూమి వైపు తిప్పారు. నేరుగా అక్కడకు వెళ్ళడం మొదలుపెట్టాము. నేను ఆయన వైపు చూసి, ఆయన మఖమును చూసాను, ఆయన కళ్ళలోకి చూడగలిగాను, ఆయన ముఖములో ఏదో చెయ్యాలని ఎంతో పట్టుదలకనిపించినది. యెషయా 50:7 - ("నా ముఖమును చెకుముకిరాతివలె చేసికొంటిని").

మేము భూమిమీద పడిపోము అని ఖచితముగా అనుకుంటూనే ఉన్నాను, ఆయన ముఖము ఆ దిశగా త్రిప్పుకుని చూడటం నేను చూసి, ఆయన చెయ్యి పట్టుకున్నప్పటికికూడా క్రింద పడిపోతాము అని అనిపించినది. ఎంత వేగంగా భూమి వైపు ఎగిరి వెళ్తున్నమంటే, ఆయన మరల వెనుకకు తిరిగి వచ్చేలా అనిపించలేదు. ఒక్కసారిగా మేము భూమిగుండా వెళ్ళాము. నా తలమీద గట్టిగా తగిలినట్లు అనిపించినది. అది ఒక విన్యాసాలు చూపించే చలనచిత్రం చూసినట్లు ఉంది. ఆ శబ్దం, ఒక రాకెట్ పక్కన ఉన్నప్పడు భూమి మీదనుండి ఆకాశం లోకి వెళ్ళేటప్పుడు ఎలా శబ్దం చేసుకుంటూ వెళ్తుందో అలా అంత శబ్దము మేము భూమి పైకి వెళ్ళేటప్పుడు వచ్చింది. ఆ శబ్దం మనల్ని చెవిటివారిని చేస్తుందేమో అన్నంతగా ఉంది. మేము భూమి మీదకు ప్రయాణిస్తూ వెళ్తున్నప్పుడు, దేవుని ముఖము కుడివైపుకు కానీ ఎడమవైపుకు కానీ త్రిప్పలేదు; నేరుగా భూమి వైపు మాత్రమే చూస్తూ ఉన్నారు. నేను నా కళ్ళతో మేము భూమిమీదకు వచ్చేటప్పుడు, భూమిమీద పడటము, దానిలోనికి బ్రద్దలుకొట్టుకుంటూ వెళ్ళడము, ఇలా ప్రతి ఒక్క చిన్న విషయము కూడా నాకు గుర్తుంది. నేను భూమిని, రాయిని, నీరుని, మండుతున్న అగ్నిని

చూడటంతో పాటు, నా చర్మము చీరుకుపోయి, మండిపోతున్న స్పర్శను అనుభవించాను. నిజంగానే భూమి, అగ్ని నా చర్మాన్ని చీల్చివేస్తున్నట్లు అనిపించింది. నా కలలో విపరీతమయిన నొప్పి అనుభవించాను.

ఒక్కసారిగా మేము భూమి మీదకు దూసుకుంటూ వచ్చి ఒకప్రక్కకు వెళ్ళాము. అక్కడ నిల్చుని, నా శరీరాన్ని చూస్కుంటున్నప్పుడు, అంతా చీరుకుపోయింది, నా చర్మమంతా చీరుకుపోయి విపరీతమైన నొప్పి వేసినది. కానీ అది నాకు సంభందించినది కాదు. అప్పుడు దేవుడు నా ముఖములో ముఖం పెట్టి, కళ్ళల్లోనికి కాళ్ళుపెట్టి చూస్తూ, **-" నువ్వు నా స్నేహితులను కలవాలనుకుంటున్నాను**" అని అన్నారు. నేను ఆ నొప్పితో ఏడుస్తూ ఉన్నాను. నేను ఎంతలా గాయపడ్డానో, చర్మం ఎంతలా చీరుకుపోయిందో, ఎంత బాధపడుతున్నానో ఖచ్చితంగా ఆయన గమనిస్తారు అనుకున్నాను. కానీ ఆయన అది అస్సలు పట్టించుకోనేలేదు. నేను చుట్టూరా చూసాను . ఆ ప్రదేశము చాలా కిక్కిరిసిపోయి ఉన్నది. నేను అక్కడికి ఎప్పుడూ వెళ్ళలేదు. కానీ అది భారతదేశము అని మాత్రం చెప్పగలను. అక్కడ విపరీతమైన వాసన వస్తుంది మరియు చాలా మంది జనాలు అక్కడ అన్ని చోట్లా ఉన్నారు. నేను మాత్రం దేవుని అనుసరిస్తూ ఉన్నాను. ఆయన నా వైపు కనీసం తిరిగి కూడా చూడటంలేదు. అది ఎలా ఉంది అంటే, ఆయన నా చర్మం చీరుకుపోయిన బాధని అనుభవించమన్నట్లు ఉంది. అక్కడ అన్ని చోట్లా చిన్న చిన్న పిల్లలు ఉన్నారు.

అక్కడ అందమైన అమ్మాయిలు పంజరంలో ఉన్నారు. వారిలో ప్రతి ఒక్కరితో కూడా ఆయన ఉన్నారు. ఆయన అక్కడ వారితో కేవలం నిల్చుని ఉన్నారు. భూమండలంలో మరుగైపోయిన వారిని, దేవుడు తన స్నేహితులని పిలిచారు. ఆ పిల్లల భూమి మీద పడుకుని ఉండగా, వారి మీద ఈగలు వాలడం చూసాను, వారు ఈ భయంకరమైన జీవితం నుండి మరొక దానిలోకి, మరు నిముషముల స్వర్గంలో మేల్కోవడం నేను చూసాను. ఆయన అక్కడ ప్రతి ఒక్కరిదగ్గర, ప్రతి ఒక్కరికోసం ఉన్నారు. వారిలో ఏ ఒక్కరిని కూడా అయన మరువలేదు. నా దేహమునకు తగిలిన గాయముల బాధని అనుభవిస్తూ, బహు




దుర్భరమైన ఆ సన్నివేశాన్ని చూసి నేను ఆపకుండా ఏడుస్తునే ఉన్నాను. అప్పుడు దేవుడు నా దగ్గరకు వచ్చి, నా ముఖంలోనికి చూసినప్పుడు, అయన నా గురించి విచారించడానికి వచ్చారు, నా బాధను తెలుసుకోవడానికి వచ్చారు అనుకున్నాను. ఆ క్షణంలో ఆయన నాతో -" **నీ దేహము ఎలా ముక్కలుగా అయి బాధను అనుభావిస్తున్నవో, నీ హృదయము కూడా అలా నలిగి విరిగితే కాని నీకు నా స్నేహితుల గురించి అర్ధం కాదు**" అని అన్నారు. దీనిని ఖచితంగా నేను తట్టుకోలేను. నేను అక్కడే ఉండి, చిన్న పిల్లలు చనిపోవడము, తల్లులు తమ ఆఖరి ఊపిరి తీసుకోవడము, రోగములు

వ్యాపించడము, యవ్వనంలో ఉన్న అమ్మాయిలు విక్రయిమ్పబడటము చుస్తూ ఉండగా, ఆయన -" **నీ దేహము ఎలా ముక్కలుగా అయి బాధను అనుభావిస్తున్నవో, నీ హృదయము కూడా అలా నలిగి విరిగితే కాని నీకు నా స్నేహితుల గురించి అర్ధం కాదు**" అని నాతో చెప్తూ ఉన్నారు. నేను అప్పుడు నా కన్నీళ్ళలో మునిగిపోయి నేను ఉండగా, ఆశ్చర్యంగా ఆయన నా వద్దకు వచ్చి నా ముఖం లోనికి చూసి చిన్నగా -" **నాట్యం చెయ్యడానికి ఇదే సమయం**" అన్నారు. అది ఆయనకు ఉన్న ఒక రహస్యమైన ఆయుధంలా, నాట్యం చెయ్యమని  చెప్పారు.

ఆయన తన పాదాలతో నాట్యం చేస్తున్నారు, ఆయన గెంతుతున్నారు. ఆ యొక్క నిర్దోషమయిన పాదాలు నాట్యం చేస్తుండగా, జీవితపు మరియు మరణపు ఛాయలు అన్యాయాన్ని అణగదొక్కే ఆయన పాదాలక్రింద నాట్యమాడుతూ అడవి/కోయ జనాల గంతుల వాలే ఉన్నాయి. అటువంటి శక్తిగల నాట్యాన్ని, గంతులని నేను అప్పటిదాకా చూడనే లేదు.

అప్పుడు ఆయన నా చెయ్యి పట్టుకుని, భూమి యొక్క మధ్యలో నుండి నేరుగా మళ్లీ వెళ్ళసాగాము. అప్పుడు నా చర్మం మరలా చీరుకుపోయి, నా శరీరం యొక్క మాంసము నా ఎముకలనుండి విడిపోయి వచ్చేస్తున్నట్లుగా అనిపించి, భరించలేని బాధగా ఉంది. అలా వెళ్తున్నప్పుడు, ఆ శబ్దము ఉరుముల శబ్దము వలె ఉన్నది. ఒక్కసారిగా మేము  వైద్యుని గదిలోనికి నిలబడి ఉన్నాము,




అది వైద్యాలయంలా ఉంది. నేను మొదట, నా గురించి, నేను ఎంత బాధపడుతున్నాను అని మాత్రమే ఆలోచించాను. నా ఎముకల మీద అస్సలు మాంసమే లేదన్నట్లు, మొత్తమంతా చీరుకు పోయిన్నట్లు అనిపించినది. అప్పుడు ఆయన మరలా -"**నేను నీకు నా స్నేహితులను పరిచయం చెయ్యాలనుకుంటున్నాను**" అని అన్నారు. నేను ఆ చుట్టుప్రక్కలా  చూసినప్పుడు, అక్కడ నాకు ఒక చెత్తబుట్టలో పసిపిల్లలు కనిపించారు. ఆ చెత్త బుట్టలపైన మరికొన్ని బుట్టలలో, పసిపిల్లల చిట్టి చిట్టి చేతులు, కాళ్ళు, చేతులు తలలు చూసాను. అందులోని కొంతమంది ఇంకా బ్రతికే ఉన్నారు. కొంతమంది కదులుతూ, కొంతమంది కాలిపోయి, మరికొంతమంది తలలు నలిగిపోయి మరియు కొంతమంది అయితే, పూర్తిగా నలిగిపోయి, ఇంకా కొంతమంది కళ్ళు తెరిచి చుస్తూ ఉన్నారు. నేను ఒక్కసారిగా దిగ్భ్రాంతి చెంది అలా నిలబడి ఉన్నాను. ఆయన నా కళ్ళలోకి కళ్ళు పెట్టి చూసి- " **నీ దేహము ఎలా ముక్కలుగా అయి బాధను అనుభావిస్తున్నవో, నీ హృదయము కూడా అలా నలిగి విరిగితే కాని నీకు నా స్నేహితుల గురించి అర్ధం కాదు**" అని అన్నారు. అలా నిలబడి చూస్తుండగా, మరొక్క చిన్న బిడ్డ కాలు పట్టుకుని, అమాంతంగా ఆ చెత్త బుట్టలో పడేయడం చూసాను. అప్పుడు దేవుని యొక్క ఆలోచన నేను ఊహించగలను.

"భూమి మీద నిశబ్దంగా ఉన్న వారలారా, భూమండలం మరచిపోయినవారలారా ! మీరు మరవబడలేదు! మీరు మరవబడలేదు!మీరు మరవబడలేదు!"

వారు భూమి మీద ఆ గదిలో నిశబ్దంగా ఉండిపోయారు. కానీ వారి గొంతుకు ఆ భగవంతుడు చేవియోగ్గాడు. వారి ఆర్తనాదాలు స్వర్గపు అంచులను దాటి బయటకు వెళ్ళవు. వాళ్ళు, పగలు, రాత్రి మరియు రాత్రి, పగలు రోదిస్తున్నారు, వారి బాధ నిత్యత్వము అనగా పరలోకము ఆలకిస్తుంది. దేవుని చెవి వారి మోర వింటుంది. నేను అప్పుడు ఇలా అరవడం మొదలుపెట్టాను – "నీవు ఇది వ్యర్థంగా చెయ్యడంలేదు, నీవు ఇది వ్యర్థంగా చెయ్యడంలేదు లౌ, నీవు ఇది వ్యర్థంగా చెయ్యడంలేదు లౌ ఎన్గల్! నీవు ఇది వ్యర్థంగా చెయ్యడంలేదు లౌ" **లౌ ఎన్గల్ ( సువర్తీకుని పేరు).** దైవత్వము కలిగియున్న గదిలోకుండా నేను చూడగలిగినప్పుడు, పరలోకము, లౌ ఏంజెల్ ని బాగా ఎరిగి ఉండుట నేను చూడగలిగాను. దేవుని స్నేహితులు ఎవరో లౌ కి తెలుసు. భూలోకం వదిలిపెట్టిన ఆ పసిబిడ్డల ఏడుపు, పరలోకపు వాకిళ్ళలో మ్రోగడం నాకు వినిపించినది. వారిని భూలోకం మరిచిపో వచ్చు కానీ దేవుడు వారికి చెవియొగ్గి ఉన్నారు. వారు వారిని మరిచిపోయిన భూమి మీద పగలు, రాత్రి మరియు రాత్రింబగళ్ళు న్యాయం కోసం ఆ దృఢమైన భూమి మీద రోదిస్తున్నారు కానీ వారికి దేవుడు తన చెవియొగ్గి యున్నాడు. మరల అప్పుడు దేవుడు సూటిగా నా కళ్ళల్లో కి చూసి-" **నీ హృదయము నీ దేహములా నలిగి విరిగితే కాని నీకు నా స్నేహితుల గురించి అర్థం కాదు**" అని అన్నారు.

నేను అక్కడ నిల్చుని వెక్కి వెక్కి ఏడుస్తూ ఉండగా, అప్పుడు ఆయన నా ముఖము వైపు, నా కళ్ళలోకి చూసి , మెల్లగా- " **నాట్యం చెయ్యడానికి ఇదే సమయం**" అని అన్నారు. ఆ అబార్షన్ క్లినిక్( పిండాన్ని తొలగించు ఆసుపత్రి) లో ఆయన భూలోకముపై ఎత్తైన చోట్లను అధిరోహించిన తన నిర్దోషమయిన పాదాలతో గెంతుతూ, చప్పుడు చేస్తూ ఒక "**సరికొత్త నాట్యం**" చేసారు. అది ఎంతో శక్తిగలది. నేను ఎప్పుడూ కూడా బాగా కృశించిపోయి, చేతులు ఎత్తేసినప్పుడు, ఆయన ఇలా చెప్తారు - " **నాట్యం చెయ్యడానికి ఇదే సమయం, యుద్ధానికి సమయం వచ్చింది, నాట్యం యుద్ధం చెయ్యడానికే** ". ఆయన తనయొక్క సరికొత్త తాళంతో తన పాదాలతో గెంతుతారు. ఆయన తన పాదాలతో నాట్యమాడేది రెండు అడుగులది కాదు; అది అన్యాయాన్ని అరికట్టే న్యాయమైనది. ఆయన అన్నారు -"**భూలోకం నాతో పాటు నాట్యమాడటానికి ఇంకా కొంత సమయం ఉంది. వేచి చూడు. ఇప్పటికే కొందరు నాతో కలిసి నాట్యమాడుతున్నారు. ఇంకొందరికి నేను ఆహ్వానం పంపించాను కానీ నువ్వు మాత్రం నీ హృదయం ఎప్పుడైతే విరిగి నలుగగొట్టబడుతుందో, అప్పుడు మాత్రమే నాట్యం చెయ్యాలి**".



ఆయన నావద్దకు మరలా వచ్చి, " **నీకు నా స్నేహితులను పరిచయం చెయ్యాలనుకుంటున్నాను**" అని అన్నారు. అప్పుడు మేము మరలా భూమికుండా వెళ్ళాము. నాకు నిలబడడం కూడా కష్టంగా ఉన్నది. నా గుండె పగిలి ఉన్నది. నా చర్మము చీరుకుపోయి ఉన్నది. నేను కిందకు చూసుకోగా, ఏదో పెద్ద బొంబసుగుండు(బాంబ్) నా పక్కనే పేలగా ఇలా ఐపోయాను అని అనిపించింది. మేము బాగా రద్దీగా ఉన్న ఒక వీధికుండా నడుస్తున్నాము. ఆయన నా ముందు నాడుస్తూ ఉన్నారు, నాకేమో చాలా నొప్పి బాధతో ఉండగా ఆయన మెల్లగా నడిస్తే బావుండు అనుకుంటున్నాను కానీ అది నా గురించి కాదు. ఆయన కావాలనే నాకు ఆ నొప్పి తెలియాలని అనుకుంటున్నారు. ఎందుకంటే నా హృదయం ఆ బాధ వేదన నేను నా సొంతంగా అనుభవించాలని అనుకుంటున్నారు. నేను ఆయన ప్రక్కన నడవడానికి నాకోసం ఆయన వేచియున్నారు. నాకు తెలిసి ఆ చోటు ఇశ్రాయేలు. చాలా సందర్భాల్లో ఆయన, " **హలో లేక షాలోమ్**" అని చెప్పడానికి తన తలను చిన్నగా ఊపినట్లు నేను గమనించాను. ఆయన ఏమీ మాట్లాడలేదు కానీ తన తలను చిన్నగా ఊపారు. ఆయన వారి కన్నులను బంధించి, తన తలను చిన్నగా ఊపిన తరువాత వారు కూడా తమ తలలను చిన్నగా ఊపడం, అప్పుడు వారి కన్నులు ఒక్కసారిగా పెద్దగా అవ్వడం  నేను చూసాను. అప్పుడు  వారి లోపల, ఒక వెలుగు వారిలోకుండా వెళ్ళడం నేను చూడగలిగాను. అప్పుడు ఒక్కసారిగా, ఆయన వారి హృదయపు కన్నులను తెరిచారు. ఆ క్షణంలో వారు నిజముగా దేవుని, యేసుని,  మెస్సయ్యని చూడటం నేను చూసాను. మేము యెరుషలేము వీధులలోకుండ నడుస్తూ ఉండగా, నేను వారి హృదయలోతుల్లోకి ఖచితముగా నేను చూడగలుగుతున్నాను. అప్పుడు ఒక్కసారిగా, వాళ్ళ హృదయపు తలుపులు తెరుచుకోవడము, చిన్న అగ్నిజ్వాలలు వారి హృదయములో నుండి రగులుతుండడము నేను చూసాను.

నేను ఎరిగినంతవరకు, ఆయన ఎవరిని చూసి ఆయన తల చిన్నగా ఊపారో, వారు గొప్ప అధికారము కలిగినవారు మరియు, యూదుల పెద్దలు అనబడువారు, రాబిస్ అను ఆ సంఘమునకు చెందిన వారు. దేవుడు వారి నేత్రాలను ఒక్కక్షణం లో తెరవడం నా కళ్ళారా చూసాను. దేవుడు వారికి తనను కనపరుచుకోవడం నేను చూసాను. అక్కడ రాబిస్ సంఘానికి చెందిన కొందరు పెద్దవాళ్ళకు ఆయన కనిపించడం, అది ఒక్కక్షణంలో, కనురెప్పపాటులో వారికి ఆయన కనిపించాక, అగ్ని జ్వాలలు వారి హృదయంలోకుండా వచ్చి లోతుగా వారిని దహించివేయడం, ఆ క్షణంలో వారి హృదయనేత్రాలు తెరవబడటం చూసాను. కీర్తనలు 102:16 –" ఏలయనగా యెహోవా సీయోనును కట్టియున్నాడు ఆయన తన మహిమతో ప్రత్యక్షమాయెను". ఈ రాబిస్ ని వారి గది వరకు మేము వెంబడించగా  వారు వారి ఇళ్లలోని పైన గదిలోనికి వెళ్లి, మోకాళ్ళ మీద పడి ఏడుస్తూ -" ఇది అంతటినీ మార్చేస్తుంది.ఇది అంతటినీ మార్చేస్తుంది." అని అనడం నేను చూసాను. దేవుడు వారివద్దకు వెళ్లి, మరికొంచెం జ్ఞానమును ఊదగా, వారిలోపల అగ్ని అంతకంతకు పెరిగి వారి ఎముకలకుండా ప్రవహించడం నేను చూసాను. ఒక చిన్న అగ్ని జ్వాల వారి నరనరాల్లో ప్రవహించడం నేను చూసాను. ఈ అగ్ని జ్వాల ఆగక, ఆయన నియమించిన రోజు వరకు కొనసాగుతుండగా ఆ రాబిస్, దానిని తట్టుకోలేక పెద్ద కొండమీద నుండి -" ఏసే మెస్సయ్య ...ఏసే మెస్సయ్య!" అంటూ దూకడం చూసాను.మేము కాన్సాస్

నగరములో చిన్న చిన్న ప్రార్ధనా కూటములు పెట్టుకున్నప్పుడు ఎలా దేవుని కోసం, ఆయన మహిమ కోసం ఎంతలా ప్రార్ధించేవాళ్ళమో గుర్తొచింది. కాని ఇప్పుడు దేవుడు నిజంగా కనిపిస్తాడు.నిజంగా.

నేను తిరిగి చూడగా, యేసుని ముఖము మొట్టమొదటిసారిగా చూడగలిగాను. ఆయన ముఖము కన్నీటితో నిండి ఉన్నది. ఆయన చెంపలకుండా కన్నీరు కారుతుంది. అప్పుడు ఆయన-" **ఓ ఎరుషలేమా, ఓ ఎరుషలేమా!** " అని అనడం విన్నాను. అప్పుడు ఆయనకు యెరుషలేము మీద ఎంత ప్రేమ ఉందో నేను గ్రహించగలిగాను. మరియు ప్రేమికునికి తన ప్రేమ ఇచ్చాక మరల ఆ ప్రేమ తిరిగిరానప్పుడు ఎంత బాధతో మనసు విరిగిపోతుందో ఆ బాధ ఆయనలో నాకు కనిపించినది. ఆయన మరలా నావైపు చూసి -" **నీ దేహము ఎలా ముక్కలుగా అయి బాధను అనుభావిస్తున్నవో, నీ హృదయము కూడా అలా నలిగి విరిగితే కాని నీకు నా స్నేహితుల గురించి అర్ధం కాదు** ". అని అన్నారు. నేను నా లోతుగా ఆయనకు యెరుషలేము మీద యెంత ప్రేమ ఉన్నదో అర్ధంచేసుకోగలిగాను. యాకోబు రాహేలును ఏవిధంగా ప్రేమించాడో, ఎల్కానాహన్నా హన్నాను ఏవిధంగా ప్రేమించాడో , అంతకంటే ఎక్కువగా ఆయనకు అసామాన్యమైన ప్రేమ యెరుషలేము మీద విస్తారంగా పెరిగిపోయింది. అప్పటికి నేను వెక్కి వెక్కి ఏడుస్తూనే ఉండగా నా కన్నీటిలో ఉండే ఉప్పు నా గాయాలను తాకుతూ ఉన్నాకూడా ఆ ఏడుపును ఆపలేకపోయి ఒక్కసారిగా ఈ బాధను భరించడం నా వల్లకాదు అని కుప్పకూలిపోయాను. అప్పుడు ఆయన మెల్లగా నాతో - " **నాట్యం చెయ్యడానికి ఇదే సమయం** " అని అన్నారు.

ఒక్కసారిగా మేము వైలింగ్ వాల్ (సోలోమోను కట్టించిన గోడ) వద్ద నిల్చుని ఉన్నాము, అక్కడ ఆయన తన నిర్దోషమయిన పాదాలతో మరలా నేను ఎప్పుడు చూడని విధంగా గెంతడం,నాట్యం చేయడం ప్రారంభించారు. అది ఎప్పుడంటే, నాకు ఎప్పుడైతే బాగా బాధ కలిగి ఇంకా నావల్ల కాదు అనుకున్నప్పుడు అయన ఇలా చేస్తారు మరియు ఆయన నాతో -" **నాట్యం చెయ్యడానికి ఇదే సమయం**. **నాట్యం చెయ్యడానికి ఇదే సమయం** " అని అంటారు. అవినీతికి ఎదురు పోరాడే ఆ నాట్యం,చిందులు,గెంతులలోని ఆ శక్తిని నేను అనుభవించగలను. అవినీతికి ఎదురు పోరాడే ఆ నిర్దోషమయిన దేవుని పాదాలు నాట్యం చెస్తూ,గెంతుతుండగా ఆ దృశ్యాన్ని నేను చూడగలను. యేసు-" **నాట్యం చెయ్యడానికి ఇదే సమయం**. **నాట్యం చెయ్యడానికి ఇదే సమయం** " అని అంటూనే ఉన్నారు. ఈ నాట్యము, మన ప్రార్ధనలోనుండి, భూలోకం మరిచిపోయిన, దేవుడు ఎవరినయితే తన స్నేహితులని పిలుస్తారో ఆ పేదవరికోసం మన హృదయంలో నుండి వచ్చే బాధతో ఉన్నప్పుడు మనము అప్పుడు నర్తిస్తాము. రాజులకు రాజు, భూలోకమునకు తీర్పు తీర్చెడివాడు, ఆ నిర్దోషమయిన గొప్ప ఆశయం కలిగిఉన్న పాదాలు అన్యాయానికి ఎదురుతిరిగి నాట్యమాడుతుంటే, చూడటానికి ఎంతో అద్భుతంగా ఉంది. అది అస్సలైన నాట్యము. అవి అస్సలైన చిందులు!నాట్యం చెయ్యడానికి సమయం ఇది. అప్పుడు నా కలలో నేను ఉన్నా కూడా నాకు తెలుసు, యెరుషలేము వీధులలోకుండా నడుస్తూ ఉండగా అక్కడ ఉన్న గోడపైనుండి ఆయన నర్తించడం మొదలుపెట్టారు. ఆయన యూదుల సంఘములో ఉండేది కొందరు ముఖ్య వ్యక్తులకు, రాబిస్(ఆ సంఘములోని ముఖ్య వక్తులకు) ఆయన తను నాట్యం చేస్తూనే వారికి తనను తానూ కనపరుచుకున్నారని నాకు తెలుసు. వారి కళ్ళు పెద్దవిగా అవ్వడం నేను చూసాను.వారి లోతుగా నేను చూడగా వారి గుండెలో వేగంగా కొట్టుకున్నవి. ఆయన వారి హృదయంలో ఆయన మాత్రమె మెస్సయ్య అని వారికి తెలుసుకునే "జ్ఞానమును" ఇచ్చారు. రాబోవు కాలంలో ఒక రోజున ఆ రాబిస్ సంఘములోని పెద్దలు - ఆయన వారి హృదయాలను కలచివేయగా, వారి దానిని భరించలేక, తట్టుకోలేక, యెరుషలేములోని పెద్ద కొండ పైకెక్కి, "ఏసే మెస్సయ్య! ఏసే మెస్సయ్య!" అని అరుస్తారు!.

దేవుని నామములో వచ్చువాడు ధన్యవంతుడు. ఇప్పుడు వారు చూచినదానిని దాచిపెట్టి, ఇది నిజంగా జరిగినదా అని తమను తాము ప్రశ్నించుకుంటున్నారు. రాబోవు దినమునకై ఇది యేర్పరచబడి ఉన్నది. ఇప్పుడు, ఆయన తమ హృదయము యొక్క కన్నులను తెరిచి తరువాత వారి ఎముకలను అగ్నితో కాల్చివేస్తారు. ఈ గొప్ప ప్రముఖమయ్యి వ్యక్తులు(రాబిస్) దేవుని మాటతో, ఆయనే దేవుడు అని ప్రకటిస్తూ చేదిరిపోతారు. ఇది జరుగుతుంది. ఏర్పరచబడిన దినమున, సమయమున జరుగుతుంది. ఈ రోజు జరుగుతుంది.

ఇర్మియా 20:9 -" అప్పుడు యెహోవా చేయి చాపి నా నోరుముట్టి యీలాగు సెలవిచ్చెనుఇదిగో నేను నీ నోట నా మాటలు ఉంచియున్నాను ".

ఆయన అప్పుడు మరలా నాతో -" **నీ దేహము ఎలా ముక్కలుగా అయి బాధను అనుభావిస్తున్నవో, నీ హృదయము కూడా అలా నలిగి విరిగితే కాని నీకు నా స్నేహితుల గురించి అర్థం కాదు** " అని అన్నారు.

**"నాట్యం చెయ్యడానికి ఇదే సమయం!"**